ట్రంప్ గెలుపుతో పెరిగిన మస్క్ సంపద
వాడేసిన వంట నూనెతో బయోడీజిల్
రష్యాలో 'శృంగార మంత్రిత్వ శాఖ'!
విదేశీ విద్యార్థులకు కెనడా షాక్
ఆకాశ నౌక.. పునరాగమనం!
... లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

## మరో మంత్రి ఇంట్లో చోరీ



శ్రీధర్‌బాబు సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లిన దొంగలు › 11
పోలీసులకు మంత్రి ఫిర్యాదు

ఆదివారం SUNDAY 10.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 135 ‖ వెల (Price) రూ.8.00 | నవమి

ఆదివారం, సూర్యోదయం: 6-19, సూర్యాస్తమయం: 5-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ ఋతువు కార్తీక మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 9-01 వరకు. నక్షత్రం: ధనిష్ఠ ఉదయం 10-59 వరకు, తదుపరి శతభిషం. వర్జ్యం: సాయంత్రం 5-48 నుంచి రాత్రి 7-18 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-15 నుంచి సాయంత్రం 5-40 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-09 నుంచి సాయంత్రం 4-54 వరకు. అమృతకాలం: రాత్రి 2-52 నుంచి తెల్లవారుజామున 4-22 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline



పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్య చేసుకున్న పాలకుర్తి మండలం మేకలతండాకు చెందిన గిరిజన యువకుడు లకావత్ శ్రీనునాయక్‌కు కుటుంబానికి శనివారం ఎర్రవెల్లి నివాసంలో రూ.3 లక్షల చెక్ అందిస్తున్న కేసీఆర్. చిత్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# తిట్లు నేర్పుడా.. తిండి పెట్టుడా!

11 నెలలు పూర్తయినా ఏం సగబెట్టాలో తెలుస్తలేదు

అందర్నీ కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలె. కానీ, నేను మంచి గుండాలె.. నావోడు మంచిగుండాలె అనుకోవడం అవివేకం. ప్రభుత్వంలో ఉన్నోళ్లు ఏం మాట్లాడుతున్నరో ప్రజలందరూ గమనిస్తున్నరు. ప్రజలంటే ప్రేమ ఉన్నోళ్లు..అధికారంపై బాధ్యత ఉన్నోళ్లు పిచ్చిపిచ్చిగా మాట్లాడొచ్చునా? ప్రజలు ఇచ్చిన గొప్ప అవకాశాన్ని సక్రమంగా విని యోగించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాల్సిందిపోయి ఇది కూలగొడతం..అది కూలగొడతం.. వీన్ని అరెస్టు చేస్తం.. వాన్ని లోపలేస్తం.. ఇదేనా ముచ్చట.. గిదా పాలించే తెలివి? - కేసీఆర్

- ఇండ్లు కట్టుడా.. కూలగొట్టుడా?
- ప్రభుత్వం చేయాల్సిన పనేంటిది?
- భద్రత కల్పించకుండా భయపెట్టుడా?
- అసలు రాష్ట్రంలో ఏం జరుగుతున్నది?
- ప్రజలు అధికారమిచ్చింది కూల్చేందుకా?
- బాధ్యత ఇచ్చిన ప్రజలకు సేవ చేయాలె
- ప్రభుత్వంలో ఉన్నోళ్లు బాధ్యతగా ఉండాలె
- కార్యకర్తలు హైరానా పడొద్దు.. అధికారం మనదే : బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): 'ప్రజలు అధికారమిచ్చింది పిచ్చి పిచ్చి తిట్ల కోసమా? ఛండాలమైన మాటల కోసమా? అసలు ప్రభుత్వం చేయాల్సిన పనేంది.. తిట్లు నేర్పుడా? ప్రజలకు తిండిపెట్టుడా?' అని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రజలు గొప్ప బాధ్యత ఇచ్చినపుడు ప్రభుత్వంలో ఉన్నోళ్లు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని హితవు పలికారు. 'ప్రజలు అధికారమిచ్చింది నిర్మాణం చెయ్యాలని! కూలగొట్టడానికి కాదు.. ఈ సోయి ప్రభుత్వంలో ఉన్నోళ్లకు ఉండాలె' అని హితవు పలికారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి శనివారం ఎర్రవెల్లికి పెద్దఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ నేతలు కేసీఆర్ సమక్షంలో › 2వ పేజీలో

# ఇంటింటా నిరసన

## సమగ్ర సర్వేలో సర్కారుపై జనం ఫైర్

- ప్రజాపాలన దరఖాస్తుల సంగతేంది?.. ఏడాది గడుస్తున్నా హామీలేటుపాయె
- మల్లెందుకొచ్చిన్రు.. ఇప్పుడెందుకు సర్వే?.. సంపాదన.. ఆస్తుల లెక్కలెందుకు?
- ఉన్న పథకాలు ఊడితే మళ్ల మీరిస్తరా?.. రేవంత్ సర్కారుపై రాష్ట్ర ప్రజల ఆగ్రహం
- ఎన్యుమరేటర్లపై ప్రజలు ప్రశ్నల వర్షం.. సమగ్ర వివరాల వెల్లడికి ససేమిరా



ఇథనాల్ పరిశ్రమను తరలిస్తేనే ఇంటింటి సర్వేకు సహకరిస్తామని నిర్మల్ జిల్లా ఉన్నతాధికారులతో వాగ్వాదానికి దిగిన దిలావర్‌పూర్ మహిళలు

హైదరాబాద్, నవంబర్9 (నమస్తే తెలంగాణ): ఇంటింటి సర్వే సందర్భంగా కాంగ్రెస్ సర్కారుపై ఉన్న వ్యతిరేకత తెలంగాణ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నది. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న ఆగ్రహం పెల్లుబుకుతున్నది. సర్వే వివరాల సేకరణకు వెళ్లిన ఎన్యుమరేటర్లకే ప్రభుత్వ పాలనపై ప్రజలు ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు. 'ప్రజాపాలన దరఖాస్తులు ఎక్కడ? ఆరు గ్యారెంటీలు ఏమాయె? 420 హామీలు ఎటుపాయె? మళ్లీ కొత్తగా సర్వే ఎందుకు? వివరాలు చెప్పుడెందుకు?' అంటూ అధికారులను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారు. 'సర్వే లేదు.. ఏదీ లేదు.. మాకు ఈ ప్రభుత్వమే వద్దు'' అంటూ తిప్పి పంపుతున్నారు. దీంతో చేసేదేమీలేక అరకొర సమాచారంతో, అందించిన వివరాలతోనే ఎన్యుమరేటర్లు తొలిరోజైన శనివారం తిరుగుముఖం పట్టారు. పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా తయారైందని పలువురు ఎన్యుమరేటర్లే బాహాటంగా వాపోతున్నారు. సర్వే చేయలేమంటూ కొందరు చేతులెత్తేస్తున్న పరిస్థితి నెలకొన్నది అంటే ప్రభుత్వంపై ఎంతగా వ్యతిరేకత ఉన్నదో దీన్నిబట్టే తెలుసుకోవచ్చు. సర్వే సందర్భంగా ఎన్యూమరేటర్లను › 12వ పేజీలో



పోలీసుల దాడిలో గాయపడిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

# కౌశిక్‌రెడ్డిపై సర్కారు దాడి

## దళితబంధు నిధుల కోసం నిలదీసిన కౌశిక్‌రెడ్డిపై పోలీసుల దాష్టీకం



ధర్నాలో సొమ్మసిల్లి పడిపోయిన యువకుడు

- ఆందోళనను అడ్డుకున్న పోలీసులు
- చర్మం వడిపెడుతూ.. పిడిగుద్దులు
- సొమ్మసిల్లి పడిపోయిన ఎమ్మెల్యే
- నా హత్యకు రేవంత్ కుట్ర: కౌశిక్‌రెడ్డి
- ముక్కుమూసి బూటుకాళ్లతో తన్నిండ్రు
- దాడిలో గాయపడ్డ బాధితుల ఆవేదన
- దాడిని ఖండించిన బీఆర్‌ఎస్ నేతలు

కరీంనగర్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ)/హుజూరాబాద్: దళితుల కోసం ధర్నాకు దిగిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులు దాడికి దిగారు. లాఠీలు పట్టుకోకుండా చర్మం వడిపెడుతూ, పక్కటెముకలపై పిడిగుద్దులు గుద్దారు. దీంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. దళితులే ముందుండి పోలీసు వాహనంలో హుజూరాబాద్ ఏరియా దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం కరీంనగర్ అపోలో రీచ్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. రెండో విడత దళితబంధు కోసం రోడ్డెక్కిన దళితులపైనా, వారికి మద్దతుగా నిలిచిన ఎమ్మెల్యేపైనా పోలీసులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దొరికిన వారిని దొరికినట్టు తాడుతో › 10వ పేజీలో

# రేవంత్‌రెడ్డి 'మహా' అబద్ధాలు

- మహారాష్ట్రలో సీఎం ఎన్నికల ప్రచారం
- ఆరు గ్యారెంటీల అమలుపై గప్పాలు
- 10 నెలల్లోనే పూర్తిచేశామని బొంకులు
- ప్రెస్‌మీట్‌లోనూ అదే పాట పాడిన సీఎం

హైదరాబాద్, నవంబర్ 9(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఎన్నికలకు ముందు అమలుకు సాధ్యం కాని హామీలెన్నో ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అబద్ధపు ప్రచారానికి తెరలేపారు. ఆ రాష్ట్ర ప్రజలనూ మోసగించేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీల అమలుపై చేతులెత్తేసిన ఆయన.. మహారాష్ట్రలో మాత్రం ఆరు గ్యారెంటీలపై గప్పాలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను కేవలం 10 నెలల్లోనే › 11వ పేజీలో

# రాజ కుటుంబానికి ఏటీఎం తెలంగాణ

- మహారాష్ట్ర ఎన్నికలకు తెలంగాణ పైసలు
- కాంగ్రెస్ పార్టీ వసూళ్లకు పాల్పడుతున్నది
- ఎన్నికల్లో గెలిచేందుకు ఇంత అవినీతా?
- ప్రధాని మోదీ సంచలన ఆరోపణలు

అకోలా, నవంబర్ 9: మహారాష్ట్ర ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వసూళ్లకు పాల్పడుతున్నదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఆ పార్టీ రాజ కుటుంబానికి డబ్బులు అందించే ఏటీఎంలుగా మారాయని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అకోలాలో జరిగిన ప్రచార › 7వ పేజీలో

# అవినీతిలో రేవంత్ బరితెగింపు

- నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ పనులు మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కే ఎందుకు?
- చెరిసగం పనులు అవినీతికి నిదర్శనం
- బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాల్సిన కంపెనీకి పనులా?
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపాటు

సుంకిశాలలో ప్రమాదం కారణంగా ప్రభుత్వానికి రూ.80 కోట్లు నష్టం వాటిల్లేలా చేసిన మేఘా కంపెనీకి నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ పనులను ఎందుకు కట్టబెట్టారో చెప్పాలి.. ప్రమాదానికి కారణమైన మేఘా సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు రిపోర్ట్ ఇచ్చినా ఆ కంపెనీపై సీఎం రేవంత్‌రెడ్డికి అంత ప్రేమ ఎందుకో.. › 3 - కేటీఆర్




# రోడ్డెక్కితే పన్ను!

- రాష్ట్ర రహదారులపైనా త్వరలో టోల్ ట్యాక్స్
- ప్రైవేటుపరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక
- ఇప్పటికే రోడ్లను గుర్తించిన ఆర్‌అండ్‌బీ శాఖ
- త్వరలోనే విధానపర నిర్ణయం › 11

## 2025లో 27 సాధారణ.. 23 ఐచ్ఛిక సెలవులు

సెలవుల జాబితా విడుదల చేసిన ప్రభుత్వం › 12



కొల్చారం రైతుగర్జన సభలో మాట్లాడుతున్న హరీశ్‌రావు. చిత్రంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు


## రైతుల సీఎం కేసీఆర్

# బూతుల సీఎం రేవంత్

- కేసీఆర్‌వి కిట్లు.. రేవంత్‌రెడ్డివి తిట్లు.. ముఖ్యమంత్రికి 'ఏ' సర్టిఫికెట్ ఇవ్వాలి
- రాజకీయ నాయకుల భాషకు కూడా సెన్సార్‌లా బోర్డు పెట్టాల్సి వస్తదేమో!
- రైతులు ఇబ్బందులు పడుతుంటే సీఎం, మంత్రులు జల్సాలు చేస్తుండ్రు › 2
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్‌ఎస్‌కు 100 సీట్లతో అధికారం ఖాయం
- మూసీ కంటే రేవంత్ నోటి కంపే ఎక్కువ.. కొల్చారం రైతుగర్జనలో హరీశ్ ఫైర్

కేసీఆర్ అంటే వికాసం.. రేవంత్ అంటే వినాశనం

ఇది మార్పు కాదు ఏమార్పు : దేశపతి శ్రీనివాస్




# పోలీసులపై గిరిజనుల తిరుగుబాటు › 3

- సివిల్ పంచాయితీకి వెళ్లిన ఎస్సై, సిబ్బంది నిర్బంధం
- భూ ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నారని ఆగ్రహం
- సీఐ, తహసీల్దార్ జోక్యంతో సద్దుమణిగిన వివాదం
- విచారణ తరువాతే వివరాలు చెప్తామన్న అధికారులు
- శంషాబాద్ మదనపల్లిలో గిరిజన భూముల వివాదం

# సాగర్ నీటి లెక్కలపై మళ్లీ లొల్లి

- కుడికాల్వ నీటి విడుదలపై వివాదం
- నీటి లెక్కలను నమోదు చేయకుండా అడ్డుకున్న ఆంధ్రా అధికారులు › 11
- ఉన్నతాధికారుల సూచనలతో సమస్య పరిష్కారం